పత్రికాప్రకటన కాకినాడ, 19.1.2019

70వ భారత గణతంత్ర దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శనివారం రాత్రి కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జిల్లా అధికారులతో సమావేశమై ఈ నెల 26 వ తేదీన స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లను ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను నాణ్యమైన ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జన రంజకంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకలలో పోలీస్, ఎపిఎస్‌పి, ఎన్‌సిసి దళాలతో పాటు సిఆర్‌పిఎఫ్, అటవీ శాఖల దళాలు, రాష్ట్ర స్థాయి బహుమతి సాధించిన స్కూల్ బాండ్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు కూడా కవాతులో పాల్గొవాలన్నారు. వేడుకలలో స్వతంత్ర సమరయోదులు, జాతీయ స్థాయిలోఉత్తమ ప్రతిభ చూపిన జిల్లా విద్యార్థులు, ఉత్తమ రైతులకు, ఉత్తమ సేవలు అందిస్తున్న అనాధ, వృద్ధాశ్రమాలకు, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు ప్రశంనీయ సేవలు అందిస్తున్న సంస్థలకు సత్కారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. లబ్దిదారులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు, అసెట్ల పంపిణీ, వివిధ ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న శాఖలు, కార్పొరేషన్‌లు తమ పథకాల థీమ్‌లతో శకటాలను ప్రదర్శించాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను పోటీల ద్వారా అత్యుత్తమమైన వాటిని ఆరు టీములను ఎంపిక చేసికు ఒక్కొక్క ప్రదర్శన 4 నిమిషాలు మించకుండా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లా సంస్కృతిని ప్రతిబింబించే 15 నిమిషాల కళా ప్రదర్శనలను సమాచార శాఖ ద్వారా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కవాతు బృందాలు, శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలకు ముందు రెండు రోజులు రిహార్సల్స్ నిర్వహించాలని సూచించారు. ఉత్తమ పనితీరు చూపిన ప్రభుత్వ శాఖకు రోలింగ్ షీల్డ్ ఏర్పాటు చేయాలని డిఆర్ ఓకు సూచించారు. అధికారులు, విద్యార్థులు, సందర్శకుల కూర్చేనే గ్యాలరీను మరింత విస్తరించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించి 26వ తేదీ సాయంత్రం స్థానిక రాజాట్యాంకు ఆవరణలోని భారతమాత విగ్రహం వద్ద దేశభక్తి పూరిత సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాఖలు వారీగా చేపట్టవలసిన అంశాలను సూచించి, అన్ని శాఖలు సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఎఫ్ఓ నందని సలారియా, డిఆర్ ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ ఆర్‌డిఓ బి.రాజకుమారి, డిఎస్‌పి రవివర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)